www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -244 శనివారం 16 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## శిల్పకళావేదికలో లోక్ మంథన్

LokManthan

Bhagyanagar - 2024

హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్‌లో లోక్ మంథన్‌పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 22న లోక్‌మంథన్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి

తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు

మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...

పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం

మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర


మీడియా సమావేశంలో బిజెపి నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## కార్తిక పౌర్ణమి శోభ

### భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: కార్తిక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శైవ క్షేత్రాలు భక్తులతో సందడిగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు పోటెత్తారు. సముద్ర, నదీతీరాలలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. దక్షిణ కాశీగా భాసిల్లుతున్న శ్రీశైలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో మహిళలు 365 ఒత్తులతో కార్తిక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ద్రాక్షారామం, కోటప్పకొండ, శ్రీకాళహస్తి, మహానంది తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు.



## ధాన్యం ఉత్పత్తిలో మనమే అగ్రస్థానం



- ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో ధాన్యం పంట
- వడ్లు కొన్న అయిదు రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బు
- సన్న బియ్యంకు బోనస్ ఇస్తున్నాం
- కావాలనే విపక్షాల ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారు
- ఆధిపత్యం కోసమే బిజెపి, బిఆర్ ఎస్ ల పోరు
- మంచి చేస్తున్నా ప్రభుత్వంపై విమర్శలు
- రైతులకు న్యాయం చేస్తున్నది మేమే
- మీడియా సమావేశంలో మంత్రులు తుమ్మల, దుద్దిళ్ల



హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: రాష్ట్రంలో ఆధిపత్యం కోసం బీఆర్ఎస్ , బీజేపీ లు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. సచివాలయంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే ధాన్యం కోనుగోలు కొనసాగుతోందని అన్నారు. అయినా బీజేపీ రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని పేర్కొన్నారు. ప్రభుత్వం తప్పు చేసిందని నిరూపిస్తే.. సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

మిగతాది 2లో...

వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు.



## అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ సంగతి తేలుస్తాం

- కేటీఆర్ హెచ్చరిక
- ఈరోజు కొడంగల్ తిరగబడ్డది...
- రేపు తెలంగాణ తిరగబడుతుందన్న కేటీఆర్
- కేసులు ఎన్ని పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం
- సీఎం సోదరుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:మేం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డిని ఏం చేయాలో తమకు తెలుసని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈరోజు కొడంగల్ తిరగబడ్డది... రేపు తెలంగాణ తిరగబడుతుందని వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. లగచర్ల ఘటనలో అరెస్టై... సంగారెడ్డి జైల్లో ఉన్న వారితో ములాఖత్ అనంతరం ఆయన జైలు బయట మీడియాతో మాట్లాడారు.

మిగతాది 2లో...

## హరీశ్, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు

### : పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

త్వరలోనే బిఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఎమ్మెల్యేలు



హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

మిగతాది 2లో...



## హైదరాబాద్ కు అలెగ్రో

### సెమీ కండక్టర్స్ రిసెర్చ్, డెవలంప్ సెంటర్ ఏర్పాటు చేయనున్న అలెగ్రో మైక్రోసిస్టమ్స్ : వెల్లడించిన మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: వందేళ్ళ చరిత్ర కలిగిన అలెగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్ లోని సెమీ కండక్టర్స్ ఆర్ అండ్ డి సెంటర్ ను ఏర్పాటు చేయబోతోందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు అన్నారు. ఆటోమోటివ్ సెమీకండక్టర్స్‌లో గ్లోబల్ లీడర్, టెస్లా, టాటా వంటి అగ్ర ఈవీ బ్రాండ్‌లకు కీలకమైన సరఫరాదారు అయిన అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ ఈ సెంటర్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. వచ్చే ఐదు ఏళ్లలో 500 మందికి ఉపాధి కల్పించే లక్ష్యం అన్నారు. ఇండియాలో ఎన్నో ప్రధాన నగరాలను కాదని హైదరాబాదులో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ప్రభుత్వపరంగా వారికి అన్ని విధాలా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇక్కడున్న ఎకో సిస్టం, స్కిల్ వర్కర్ల అవైలబిలిటీ, గవర్నమెంట్ పాలసీస్ ఇవన్నీ వ్యాపారానికి చాలా అనుకూలంగా ఉన్నాయన్నారు.

మిగతాది 2లో...



## సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి

విధుల్లో 87వేల ఎన్యుమరేటర్లు

సిద్దిపేట, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): కొందరు కావాలనే వారి ప్రయోజనాల కోసం సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమరేటర్లను పెట్టి సర్వే జరిపిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు.

మిగతాది 2లో...

# అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ సంగతి తేలుస్తాం

(మొదటి పేజి తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుపతిరెడ్డి ఫోన్‌లో ఆదేశాలిస్తుంటే... అధికారులు పాటిస్తున్నారన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందులా మారారని మండిపడ్డారు. గతంలో ఫార్మా కంపెనీలను విమర్శించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఫార్మా కంపెనీలు కావాలని చెప్పడమే కాకుండా వేలాది ఎకరాలు కావాలంటున్నాడని మండిపడ్డారు. లగచర్ల ఘటన సమయంలో ఓ వ్యక్తి కులగణనలో పాల్గొన్నారని, అతనిని కూడా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.ఓ ఐటీఐ విద్యార్థిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కలెక్టర్ లగచర్లకు వచ్చినప్పుడు ఆందోళనలో పాల్గొన్నవారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని తెలిపారు. లగచర్ల ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారన్నారు. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. ఈ ఘటనకు సీఎం కావాలనే రాజకీయ రంగు పులిమారన్నారు.తన పదవి ఐదేళ్లే ఉంటుందని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. కొడంగల్‌ను అల్లుడి ఫార్మా కంపెనీకి రాసివ్వాలని సీఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎకరం రూ.60 లక్షల భూమిని రూ.10 లక్షలకే లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పేదవాడి కన్నీళ్ల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. రేవంత్ రెడ్డికి చేతనైతే తమతో కొట్లాడాలి తప్ప అమాయకులతో కాదన్నారు.

# హరీశ్, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు

(మొదటి పేజి తరువాయి)

ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం. ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది.ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం. మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది.

# హైదరాబాద్ కు అలెగ్రో

(మొదటి పేజి తరువాయి)

దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో సెమీ కండక్టర్ల వినియోగం విరివిగా పెరుగుతుందన్నారు. ఆటోమేటివ్ ,ఇండస్ట్రీస్ రంగాలలో సెమీ కండక్టర్ల వినియోగంపై గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ చేస్తారని తెలిపారు. అలెగ్రో మైక్రో సిస్టమ్స్ మ్యాగ్నెటిక్ సెన్సార్, పవర్ ఐసి మ్యానుఫ్యాక్చరింగ్ లో గ్లోబల్ లీడర్స్ అని తెలిపారు. ఈ రంగానికి చెందిన అతిపెద్ద కంపెనీ తెలంగాణకు రావడం చాలా సంతోషమని తెలిపారు.

# ధాన్యం ఉత్పత్తిలో మనమే అగ్రస్థానం

(మొదటి పేజి తరువాయి)

దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. 40 లక్షల ఎకరాల్లో రైతులు సన్న వడ్లను పండించారని తెలిపారు. 28 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 9.5 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వారి ఇటీవల ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రైతు భరోసా కూడా ఇస్తామని అన్నారు. రైతుల మధ్య చిచ్చుపెట్టి శునకానందం పొందకూడదని ప్రతిపక్షాలకు మంత్రి తుమ్మల కౌంటర్ ఇచ్చారు.కేటీఆర్?.. కేసీఆర్? మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్?ఎస్? హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయిందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్?ఎస్? తప్పుడు ప్రచారం చేస్తుందంటూ మండిపడ్డారు. ఆయన కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం నిధుల కొరత ఉన్నా రైతు రుణమాఫీ చేశామన్నారు. సన్నవడ్లు పండించిన రైతులకు రూ. 500 బోనస్? ఇస్తున్నామన్నారు. ఇప్పటికి33 కోట్ల రూపాయిల బోనస్? ఇచ్చామన్నారు.ప్రతి పక్షాలు బోనస్? ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని మంత్రి శ్రీధర్? బాబు మండి పడ్డారు. బోనస్? విషయంలో రైతులు ఎలాంటి అపోహలకు పోవద్దని ఆయన తెలిపారు. ధాన్యం కొన్న ఐదారు రోజులకే బోనస్? ఇస్తున్నామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? నేతలు రైతులను అన్యాయం చేశారంటూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో కోటి దీపోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

## హైదరాబాదులో కోటి దీపోత్సవం నిర్వహిస్తున్న ఎన్టీవీ అధినేత

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:



ఎన్టీవీ చానల్ అధినేత నరేంద్ర చౌదరి ప్రతి ఏటా కార్తీకమాసంలో హైదరాబాద్ లో కోటి దీపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. నేడు కార్తీక పౌర్ణమి కాగా... కోటి దీపోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వయంగా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దంపతులకు అర్చకులు పట్టువస్త్రాలు బహూకరించారు.

# సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

(మొదటి పేజి తరువాయి)

సర్వే వల్ల ఎలాంటి నష్టం జరగదని అన్నారు. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుందన్నారు. సర్వే కావాలని కోరిన వారే నేడు కనబడటం లేదని చెప్పారు. సర్వేను అడ్డుకున్న వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరికీ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పాల్గొన్నారు.

"గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు చదువుకోవడానికి ఉపయోగపడేలా చేయాలి. ఈరోజు ఎంప్లాయ్‌మెంట్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో 45 వేల



ఉద్యోగాలు ఇచ్చింది. చదివిన జ్ఞానం జీవితంలో ఏదో చోట ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఏం జరుగుతుంది అనేది తెలుసుకునే వేదిక గ్రంథాలయం. సిద్దిపేట గ్రంథాలయం రాష్ట్ర గ్రంథాలయాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం. నెహ్రూ ఐఐటీ, ఎయిమ్స్, విద్యాలయాలు, సాంకేతికత రంగంలో అభివృద్ధి చేయడం వల్లనే నేడు దేశం ముందుకు వెళ్తుంది. నెహ్రూ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. బ్రాంచ్ లైబ్రరీల సంఖ్య తక్కువగా ఉంది కావాల్సిన మెటీరియల్ అందించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాంతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకో సీనియర్ అధికారిని నియమించి ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు బాగా పండాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని చెప్పారు. 20 మంది డిఫల్టర్‌లు ఉన్నారు.. ప్రభుత్వ బకాయిలు చెల్లించి మీరు కొనుగోలులో పాల్గొనాలని కోరారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారు..వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# శిల్పకళావేదికలో లోక్ మంథన్

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:

మాజీ సిఎం కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదుని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.



'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్

శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్‌లో లోక్ మంథన్‌పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో ఈ ఏడాదిలో అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్‌మంథన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 22న లోక్‌మంథన్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా 24న జరిగే ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, విదేశీ అతిథులు హాజరుకానున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. 'రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

## గాడిద పాల పేరుతో ఏపీ, తెలంగాణలో

# రూ.100 కోట్ల మోసం

### ఒక్కో గాడిదను రూ.1.5 లక్షలకు విక్రయించిన చెన్నైకి చెందిన 'డాంకీ ప్యాలెస్'

### లీటర్ గాడిద పాలను తామే రూ.1 వెయ్యికి కొంటామన్న 'డాంకీ ప్యాలెస్'

### ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయన్న బాధిత రైతులు

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:

గాడిద పాల ఉత్పత్తి పేరుతో ఘరానా మోసం వెలుగు చూసింది. చెన్నైకి చెందిన ఓ సంస్థ తెలంగాణ, ఏపీ సహా నాలుగు రాష్ట్రాల రైతులను మోసం చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




రాష్ట్రాలలో రూ.100 కోట్లకు పైగా మోసానికి పాల్పడినట్లు బాధితులు చెబుతున్నారు. గాడిద పాల ఉత్పత్తి పేరుతో మోసపోయిన రైతులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. 'డాంకీ ప్యాలెస్' అనే చెన్నై సంస్థ ఒక్కో గాడిదను రూ.1.5 లక్షలకు తమకు విక్రయించిందని, లీటర్ గాడిద పాలను రూ.1,000కి కొనుగోలు చేస్తామని చెప్పిందని బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. మూడు నెలల పాటు గాడిద పాలను కొనుగోలు చేసి నమ్మకం కలిగించినట్లు చెప్పారు. అయితే గత 18 నెలలుగా గాడిద పాలకు డబ్బులు ఇవ్వడం లేదని వారు వాపోయారు. 'డాంకీ ప్యాలెస్' సంస్థ తమకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు తమకు న్యాయం చేయాలని బాధితులు మొర పెట్టుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన సాయిబాబు అనే బాధితుడు మాట్లాడుతూ... 'డాంకీ ప్యాలెస్' గురించి చెబితే తాను రూ.56 లక్షలు ఇన్వెస్ట్ చేశానని... తమకు మూడు నెలల పాటు డబ్బులు ఇచ్చారని, కానీ ఆ తర్వాత నుంచి ఇవ్వలేదన్నారు. తమ ఆందోళనపై ఏపీ మంత్రి లోకేశ్ స్పందించాలని కోరారు. తెలంగాణ నుంచి కేటీఆర్ ఈ ఘటనపై స్పందించారని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 16 నవంబర్ 2024

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ మహా శివుడికి దీపారోత్సవం..

## కార్పొరేటర్ పవన్ కుమార్..




ప్రజావినికిడి,(కొత్తపేట):శుక్రవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా శివగంగా కాలనీలో వున్నటువంటి సదా శివాలయంలో దీపారాధనతో శివుడికి పూజలు చేయడం జరిగింది.ఈ దీపోత్సవ కార్యక్రమలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం దేవాలయంలో ఆకాశ దీపం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆ మహాదేవుడికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్,అంబాల మల్లేష్ గౌడ్,కోర్లపల్లి స్వామి, నీలకంఠం రమేష్, నాయకులు తోట మహేందర్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న దాన కార్యక్రమంలో

## పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్..




ప్రజావినికిడి,(కొత్తపేట):శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ నాగోల్ రోడ్డులో కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజక సంఘం నాయకులు బ్రహ్మయ్య వారి బృందం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం ప్రజలకు అన్నం వడ్డించారు. నిర్వాహకులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వగ్గుల సత్యనారాయణ, చైతన్య , వెంకటేష్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ది గ్లోబల్ స్కూల్స్ లో ఘనంగా లక్ష దీపోత్సవం

## శివ నామస్మరణతో మార్మోగిన పరిసరాలు

## హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు



ప్రజావినికిడి,(అల్మాస్గూడ): నవంబర్15, చీకటిని పారదోలి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని శ్లోక ది గ్లోబల్ స్కూల్స్ సీఎండీ జైపాల్ రెడ్డి అన్నారు. కార్తీకమాసం,కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్లోక ది గ్లోబల్ స్కూల్స్ అల్మాస్ గౌడ బ్రాంచ్ లో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.లక్ష దీపోత్సవానికి ముఖ్యఅతిథిగా జైపాల్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలను ఇనుమడింపజేసేందుకు శ్లోక ది గ్లోబల్ స్కూల్స్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉద్దేశంతో లక్ష దీపోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.లక్ష దీపోత్సవం సందర్భంగా శివునికి వివిధ రకాల అభిషేకాలు,అర్చనలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులచే లక్ష దీపోత్సవాన్ని చేపట్టారు. ఓం నమః శివాయ నామంతో పాఠశాల పరిసరాలు మార్మోగాయి.లక్ష దీపోత్సవానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరై దీపాలను వెలిగించారని ప్రధానోపాధ్యాయురాలు అంజనాశ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో

## సుడిగాలి పర్యటనలు చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

- సుషీల్ కుమార్ షిండేతో సమావేశమైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..
- తెలంగాణ ప్రజలున్న షోలాపూర్ లో మంత్రి ప్రచారానికి అపూర్వ స్పందన..
- అడుగడుగునా జై జై లతో స్వాగతం పలుకుతున్న తెలుగు ప్రజలు
- తెలంగాణ పథకాలు.. మహారాష్ట్రలోనూ అమలు కావాలని నినాదాలు..
- రాబోయేది కాంగ్రెస్ కూటమే.. అండగా ఉండాలని ప్రజల్ని కోరుతున్న మంత్రి కోమటిరెడ్డి
- ఎవ్వరు ఎన్ని చెప్పినా.. మా ఓటు చెయ్యి గుర్తుకే అంటూ మహా ప్రజల అభయం..
- మంత్రి ప్రచారసరళి చూసి సంతోషంవ్యక్తం చేసిన ప్రణితీ షిండే, సుషీల్ కుమార్ షిండే..
- ఒక్క క్షణం విశ్రాంతి లేకుండా ప్రజల్లోనే ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..
- మంత్రి వెంట ప్రచారంలో పాల్గొన్న జడ్చెర్ల శాసనసభ్యులు జనంరెడ్డి అనిరుద్ రెడ్డి..




ప్రజావినికిడి,(మహారాష్ట్ర): మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ కూటమి బంపర్ మెజార్టీతో గెలిచి అధికారం చేపట్టబోతుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,షోలాపూర్ పార్లమెంట్ సభ్యురాలు ప్రణితి షిండేతో కలిసి రెండు రోజులుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న మంత్రి కాంగ్రెస్ పార్టీ పట్ల మహా ప్రజల్లో ఆదరణ బాగుందని.. ఎక్కడికెళ్లినా కాంగ్రెస్సే కావాలని ప్రజలు ఎదురేగి స్వాగతం పలుకుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం రోజు ఉదయం మొదటి దఫా ప్రచారం పూర్తి చేసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి సుషీల్ కుమార్ షిండేతో సమావేశమయ్యారు. రెండు రోజులుగా మహారాష్ట్రలోని షోలాపూర్ నియోజకవర్గంతో పాటు వివిధ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తన ప్రచార అనుభవాలను సుషీల్ కుమార్ షిండేతో పంచుకున్నారు. ప్రచారం సరళి,ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ గురించి వివరించారు. తెలంగాణకు చెందిన అనేక జిల్లాల నుంచి వచ్చిన చేనేత, యాదవ,కురుమ సోదరులు కాలనీలను ఏర్పాటు చేసుకున్నారని.. అక్కడికి వెళ్లగానే వారు అపూర్వ స్వాగతం పలికిన తీరు సంతోషం కలిగించిందని ఈ సందర్భంగా మంత్రి షిండేకు వివరించారు.తెలంగాణలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలోనూ అమలు కావాలని ఇక్కడి ప్రజలు బలంగా కోరుకుంటున్నట్లు మంత్రి సుషీల్ కుమార్ షిండే దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమానికి పట్టంకట్టే పార్టీ అని..అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల్తేనని ప్రజలకు వివరించినట్టు ఆయన చెప్పారు. ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే కాంగ్రెస్ కూటమి బంపర్ మెజార్టీతో గెలవబోతుందనేది స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.తెలంగాణకు షోలాపూర్ కు విడదీయలేని బంధం ఉందని, అత్యధిక జనాభా తెలంగాణ ప్రాంతానికి చెందినవారేనని సుషీల్ కుమార్ షిండే ఈ సందర్భంగా చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమావ్యక్తం చేశారు.ప్రచారంలో ఏ ప్రాంతాన్ని వదిలిపెట్టకుండా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ గెలుపు కోసం శ్రమిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఈ సందర్భంగా సుషిల్ కుమార్ షిండే అభినందించారు.

# ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నవంబర్ 15,కార్తీక పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యంగా అనేక వసతులను ఏర్పాటు చేయటం జరిగిందని ఆలయ ఫౌండర్ చైర్మన్ గుంటి లక్ష్మణ్,ప్రేమ్ కుమార్ ఈవో అర్చక సంఘం ప్రతినిధులు తెలియజేయడం జరిగింది.కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి సత్యనారాయణ స్వామి వ్రతాల నిర్వహణ కోసం ఉపవాస దీక్షలు ప్రత్యేక పూజలకు సంబంధించి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి దగుల్బాజీ పనులు..

## మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్..

## రేవంత్ రెడ్డి పదకొండున్నర నెలల "హనీమూన్" ముగిసింది..

## ఏ మొహం పెట్టుకొని ఏడాది ఉత్సవాలు చేస్తారు..? కాంగ్రెస్ సర్కార్ అన్ని మంత్రి శాఖల విఫలం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):




గత పదకొండున్నర నెలల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన హనీమూన్ ముగిసిందని ఏడాది సంబరాలకు సిద్ధమవుతున్న వేళ ప్రజలకు ఏం మంచి చేశారని? ఏ మొహం పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబరాలు జరుపుకుంటారని మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్ (స్వామీ) ప్రశ్నించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత పదకొండున్నర నెలల పాలన పూర్తి అయ్యిందని ఇందులో అన్ని ప్రభుత్వ శాఖలు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి తన వద్ద పెట్టుకున్న హోం శాఖ, విద్యాశాఖ తదితర ముఖ్యమైన శాఖలను ఆయన వద్ద పెట్టుకుని ఘోరంగా విఫలమయ్యారని చెప్పారు.ఇక వ్యవసాయ, రెవిన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖలు కూడా ఘోరంగా విఫలమయ్యాయని ప్రజలకు ఏం మంచి చేశారని ఏడాది సంబరాలకు సిద్ధం అవుతున్నారని తెలిపారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుర్తించిన రేవంత్ రెడ్డి వాటిని మరిచిపోయారని ప్రశ్నించారు. చెప్పేవి శ్రీరంగనీతులు చేసేవి దగుల్బాజీ పనులని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కడుపు రగిలిన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే డబ్బులు ఇచ్చి చేస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్న వారు పర్సనల్ క్యారెక్టర్ అనైజిలేషన్ చేస్తున్నారని పూర్తి దిగజారుడు రాజకీయాలకు పూనుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కరెంటు సమస్య పునరావృతమవుతుందని, అదేవిధంగా శాంతిభద్రతలు క్షీణించాయని రాబోవు రోజుల్లో ప్రజలు సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని గల్లా పట్టి ప్రశ్నించే రోజులు ముమ్మందు ఉన్నాయని హెచ్చరించారు.పేదోడి ఆక్రోశాన్ని రాజకీయంగా చూస్తే సర్వనాశనం అయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని హెచ్చరించారు. కొడంగల్ నియోజకవర్గంలో పేద ప్రజల భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికార లాంఛనాలతో తిరుగుతున్నారని ప్రశ్నించారు.కలెక్టర్ స్థాయి అధికారులు కూడా తిరుపతిరెడ్డికి వంగి సలాములు కొడుతున్నారని ఇదేం ప్రజాపాలనో అర్థం కావడం లేదని అన్నారు.ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ గిరిజన నాయకుడు చందు నాయక్ పాల్గొన్నారు.

# ఏ ఒక్క రైతు కు నష్టం జరగకుండా చూస్తా..

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో తన కార్యాలయంలో మూడు రోజుల క్రితం సమావేశం అయిన ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దానిలో భాగంగా కొందరు రైతులు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరిన నేపథ్యంలో శుక్రవారం రోజు తన కార్యాలయంలో ఎల్బీనగర్ జోన్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ.శ్యామ్సాన్ గార్లను తన కార్యాలయానికి పిలిపించి వారికున్న అనుమానాలు నివృత్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్,పాపిరెడ్డి కాలనీ క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్ పెట్ శివారులో కలిపి బి.ఎన్.రెడ్డి.నగర్ శివారు 21 కాలనీలలో నెలకొన్న వరద మరియు డ్రైనేజీ సమస్య తీర్చడానికి ఒక ప్రణాళిక చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఇట్టి ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడం జరిగింది.కావున అట్టి రైతులకు తగు నష్టపరిహారం ఏ విధంగా ఇస్తే బాగుంటుందని అధికారులను అడిగి రైతులకు వివరించడం జరిగింది.అధికారులు మాట్లాడుతూ,రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఏ ఒక్క రైతు నష్టపోకుండా తగు చర్యలు తీసుకుంటామని అలాగే ప్రభుత్వం నుంచి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది అని తెలిపారు.రైతులు సహకరిస్తే త్వరలోనే ఈ ట్రంక్ లైన్ సమస్య ఒక కొలిక్కి వస్తుందని రైతులకు విజ్ఞప్తి చేశారు.దానికి రైతులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో భారస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,రైతులు జక్కిడి మోహన్ రెడ్డి,జక్కిడి శేఖర్ రెడ్డి,జక్కిడి శ్రీనివాస రెడ్డి,జక్కిడి సుధాకర్ రెడ్డి,జక్కిడి ప్రభాకర్ రెడ్డి,జక్కిడి హర్షవర్ధన్ రెడ్డి,జక్కిడి శ్రీకాంత్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపిన నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జై రామ్ నగర్ వాసులు అనిల్ సోదరి కె.భారతి కి రూ. 1,00016 ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలనిపేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెకు శ్రీనివాస్,ఎంఎంసి బీసీ సెల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ వర్మ, అనిల్,సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేయర్ నివాసంలో వివరాలు స్వీకరిస్తున్న ఎన్యుమరేటర్



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాచుపల్లి హిల్ కౌంటీ లోని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన సర్వే లో మేయర్ పాల్గొని వివరాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికేదిక్సూచిగా నిలుస్తుందని,ప్రజల యొక్క స్థితి గతులు తెలుసుకునేందుకు,భవిష్య ప్రభుత్వ ప్రణాళిక ద్వారా మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రజలను భాగస్వామ్యులను చేసుకుని ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సర్వే ద్వారా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని,ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ఎన్యూమారేటర్లకు పూర్తిగా సహకరించాలని సూచించారు.

## లింగందన గ్రామం లో రేణుక ఎల్లమ్మ కల్యాణ మహొత్సవం..

- భగవంతునిపై భయం కాదు అమితమైన భక్తి ఉండాలి..
- అమ్మవారి కళ్యాణమంటే అది లోక కళ్యాణమే
- అమ్మవారి ఆశీర్వాదం ఉంటే భవిష్యత్తు అంతా మనదే..
- కళ్యాణ మహొత్సవంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కేశంపేట):** భగవంతుడు అంటే భయం కాదు అపరిమితమైన భక్తి కలిగి ఉండాలంటూ, అమ్మవారి కళ్యాణమంటే అది లోక కళ్యాణమే, అమ్మవారి ఆశీర్వాదం మనపై ఉంటే నరదృష్టి తొలగి భవిష్యత్తులో అడ్డంకులన్నీ తొలగి సకల సౌఖ్యాలు, సంపదలు అందరికీ చేకూరుతాయని, అమ్మవారి కళ్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తూ,అమ్మవారి దయవల్ల రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం లింగంధన గ్రామంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహొత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు పిఏసిఎస్ చైర్మన్ జగదీష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్, లింగందన మాజీ సర్పంచ్ ప్రతాప్, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రామ ప్రజలు, నాగిళ్ళ రామస్వామి, నాగిళ్ళ కృష్ణయ్య, జంగయ్య, వెంకట్, కృష్ణయ్య,పురుషోత్తం, భాస్కర్, బాలస్వామి, కనుగుల శ్రీను, తిరుపతి రెడ్డి,లింగం, శేఖర్,మణికంఠ, బాబు,చిన్న రాములు, తొమిది రేకుల ఉపసర్పంచ్ రాంరెడ్డి, పురుషోతం,కిషోర్, మల్లేష్, ఆంజనేయులు, నరసింహ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కన్న తల్లిని రోకలితో కొట్టి చంపిన కసాయి

వికారాబాద్ నవంబర్ 15,ప్రజావినికిడి: మద్యానికి డబ్బులు ఇవ్వలేదని ఓ కసాయి కొడుకు తన సొంత తల్లిని ఇంట్లో ఉన్న రోకలితో కొట్టి చంపాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా, యలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన చంద్రమ్మ తన కుమారుడు వెంకటప్పతో కలిసి ఉంటోంది. కుమారుడు వెంకటప్ప ఏ పని చేయకుండా గ్రామంలో జులాయిగా తిరుగుతుంటాడు. తల్లి దగ్గర డబ్బులు తీసుకొని మద్యం తాగుతూ ఉంటాడు. వెంకటప్ప భార్య సునీత భర్తతో వేగలేక తన తల్లి ఊరు హాజీపూర్ వెళ్లి అక్కడే ఉంటోంది.రెండు రోజుల క్రితం మద్యం కోసం తల్లిని రోకలిబండతో చిదకబాదాడు. దీంతో గాయాలపాలైన తల్లిని వెంకటప్ప ఆసుపత్రికి కూడా తీసుకెళ్లకపోవడంతోపాటు ఎలాంటి వైద్యం అందించలేదు. కనీసం తాగడానికి నీళ్లు కూడా ఇవ్వని క్రమంలో ఆమె శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు కోడలికి సమాచారం అందించడంతో ఆమె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## మరో అరుదైన అవార్డు దక్కించుకున్న శ్రీ వేద యూనివర్స్ ది స్కూల్

- 2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది..
- ఉత్తమ విద్యా నాయకురాలిగా అవార్డు అందుకున్న డైరెక్టర్ డాక్టర్ అర్చన రాయ్..
- వైజాగ్ లో ఘనంగా 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024
- హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల.. (వ్యవస్థాపకుడు, చైర్మన్ శ్రీవేద యూనివర్స్ ది స్కూల్)






ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్) : 2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ కు దక్కడం అభినందనీయం అని శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం విశాఖపట్నం లో నిర్వహించిన 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స 2024 కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ శివారులో గల శ్రీ వేద యూనివర్స్ ది స్కూల్ కు అరుదైన అవార్డు దక్కింది.ఈ సందర్భంగా అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాల అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్,ఉత్తమ విద్యా నాయకురాలు అవార్డు పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అర్చనా రాయ్‌కు లభించాయని చైర్మన్ ఆనందంగా వెల్లడించారు.లింక్డిన్ సంస్థతో పార్ట్నర్‌గా ఉన్న ఆర్డర్‌కామ్ మీడియా సంస్థ నిర్వహించినలింక్డిన్ ప్రెజెంట్స్ 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స 2024కార్యక్రమాన్ని విశాఖపట్నంలోని ది ఫెయిర్‌ఫీల్డ్ బై మెరియట్ లో ఈ అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు. మా పాఠశాల శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను “అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాల” పురస్కారాన్ని అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల తెలిపారు.

## అక్షరానికి అతడు “మూడో నేత్రం”..

**“శంకరుడి” సంకల్పపు విజయ యాత్ర..**
**భారీ విరాళాలతో ముందుకు వస్తున్న దాతలు..**
**రూ.25 లక్షలు అందజేసిన “స్వస్తిక్ మిర్చి పరిశ్రమ” యాజమాన్యం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):

మనిషికి చదువు మూడో నేత్రం అంటారు పెద్దలు.. అలాంటి అక్షరానికే మూడో నేత్రంగా ఉండి సంకల్ప సిద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే ‘వీర్లపల్లి శంకర్’. ఒకవైపు ప్రజా సమస్యలు, పాలన వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు పూర్వ విద్యార్థుల, దాతల సహకారంతో షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను అత్యాధునికంగా నిర్మించేందుకు సంకల్పించుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాతలు స్పందించి భారీగా విరాళాలు అందజేస్తుండడంతో కళాశాల నిర్మాణం వేగం పుంజుకుంటుంది. తాజాగా కొత్తూరు మండల పరిధిలోని స్వస్తిక్ మిర్చి పరిశ్రమ యజమాని “విజయ్ కుమార్ షా” పెద్ద ఎత్తున భారీ విరాళం అందజేశారు.షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.25 లక్షల రూపాయల చెక్కును సీనియర్ కాంగ్రెస్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ద్వారా అందజేశారు. ప్రతి మనిషికి చదువు మూడో నేత్రం అయితే కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకరుడు కూడా మూడో నేత్రం. ఆయన సంకల్ప ప్రయాణానికి ఒక్కసారి తెర తీస్తే..

### ఒక్క అడుగు..

పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో కళాశాల నిర్మాణం చేపడతానని చెప్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గత సెప్టెంబర్ ఉపాధ్యాయ దినోత్సవం రోజున తన సంకల్పానికి తరలించారు.అదే రోజు వేదిక పైన 25 లక్షలకు పైగా ప్రకటించిన దాతలు ఇప్పటికే ప్రకటించిన మొత్తాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ కార్యక్రమం పూర్తయిన కొద్ది రోజులకే కళాశాల వద్ద భూమి పూజ నిర్వహించడం, మరుసటి రోజు నుంచే జెసిబిల ద్వారా పనులు ప్రారంభించడం చకచక జరిగిపోయాయి. జరుగుతున్న పనులను చూసి స్పందిస్తున్న దాతలు వడివడిగా ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. ఇటీవలే దండు శరత్ బాబు,వాసు సోదరులు, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఇబ్రహీం,సయ్యద్ సాదిక్,నరసింహారెడ్డి తదితరులు 10 లక్షల పైగా విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. మరుసటి రోజున అఖిల భారత యాదవ మహాసభ నాయకుడు రఘునాథ్ యాదవ్, మరికొందరు విరాళాలు ఇచ్చారు. ఇక తాజా విషయానికి వస్తే..

### భారీ మొత్తంలో..

కళాశాల భవన నిర్మాణం నిమిత్తం మొట్టమొదటిసారిగా భారీ విరాళం ఇచ్చిన ఘనత స్వస్తిక్ మిర్చి పరిశ్రమ యజమాన్యానికి దక్కుతుంది.పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి ప్రోద్బలంతో స్వస్తిక్ మిర్చి పరిశ్రమ యజమాని విజయకుమార్ షా
ఆయన పెద్ద ఎత్తున 25 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందించడం విశేషం.ఆయన మాత్రమే కాకుండా కొత్తూరు మండలానికి చెందిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ 5 లక్షలు, ఆగిరి శేఖర్ గుప్తా 1,11,000 ఎమ్మెల్యేకు విరాళాలు అందించారు. విద్యార్థులకు మూడో నేత్రమైన చదువు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలన్న సదుద్దేశంతో తన మూడో నేత్రాన్ని కళాశాలపై పెట్టి ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభినందనలు అందుకుంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కొండా


హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ బోర్డును తీసుకొచ్చిందని, సుప్రీంకోర్టుకు మించి వక్ఫ్ బోర్డుకు అధికారాలిచ్చారని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు అనేది ఒక క్రూరమైన హాస్యం. నవ్వాలో.. ఏడవాలో.. బాధపడాలో తెలియని పరిస్థితిగా ఉందని అన్నారు. ఔరంగజేబు విధానాలు ఇప్పటికీ ప్రజలను పీడిస్తున్నాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ‘300 ఏళ్ల క్రితం ఔరంగజేబు నోటి మాటతో భూములు ఇచ్చి ఉండొచ్చు. కానీ, నేడు కుప్పలు కుప్పలుగా డాక్యుమెంట్స్‌తో ఆ భూములు మావి అని అంటున్నారు. ప్రజాస్వామ్యంలో సుప్రీంకోర్టు కీలకం.. ఎవరైనా సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాల్సిందే.. శీతాకాల సమావేశాల్లో వక్ఫ్‌బోర్డు బిల్లు పార్లమెంట్‌లో పాస్ అవుతుంది. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం సమాజానికి వ్యతిరేకం కాదు‘ అని ఎంపీ అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఘనంగా రావుల రమేష్ జన్మదిన వేడుకలు..





ప్రజావినికిడి,(మునుగోడు):
మునుగోడు నియోజకవర్గం పరిధిలోని గట్టుప్పల్ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం తమ నివాసంలో కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి,రమేష్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజా సేవలో నిరంతరం కొనసాగాలని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పథకాల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేసే దిశగా ప్రయత్నించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అబ్బనబోయిన లింగయ్య,టేకుమట్ల శ్రీరాములు,భీమనపల్లి యాదయ్య, దిలీపు,ఇన్నారెడ్డి, టేకుమట్ల నగేష్, సత్తయ్య,గాలయ్య, నవీన్,సునీల్ చింటూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
125 గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వాస్తవ్యులు చిన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భరత్ కుమార్ సాయి రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌ను వేధిస్తున్న ట్రాఫిక్

**వర్షాకాలంలో వరదల్లా మారుతున్న రోడ్లు ఈ రెండు ప్రధాన సమస్యలపై ఫోకస్**

**పక్కా ప్రణాళికకు సిద్ధం అవుతున్న సర్కార్**



హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ప్రధానంగా ట్రాఫిక్, వరదల సమస్యలను ఎదుర్కొంటోంది. నిత్యం ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయి. అలాగే వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఈ రెండు అంశాలపై రేవంత్ సర్కార్ తీవ్రంగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ట్రాఫిక్‌పై ఇప్పటికే చర్చ నడుస్తోంది. రోడ్లపైకి రోజూ వందలాదిగా కొత్త వాహనాలు రావడం కూడా తలనొప్పిగా మారింది. అలాగే ఇరుకు రోడ్లు కూడా ఇక్కట్ల పాటు చేస్తున్నాయి. ఈ క్రమంలో అవసరమైన చోట అండర్ పాస్‌లో, బ్రిడ్జిలు, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిని ట్రాఫిక్ పోలీస్ విభాగం పరిశీలిస్తోంది. యూటర్న్‌లు కూడా తీవక్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తార్నాక యూ టర్న్ తొలగించాలని ఇటీవలే నిర్ణయించారు. అలాగే ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద కూడా యూటర్న్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. దీనిని కూడా తొలగించాలని కోరుతున్నారు. ఇలా నగరంలో అనేక చోట్ల, ప్రధానంగా మెట్రోల వద్ద యూటర్న్‌లు ట్రాఫిక్ కష్టాలను పెంచుతున్నాయి. ఇకపోతే వరదనీరు నేరుగా మూసీలో కలవకుండా నాలాలన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే మైడ్రా వీటిని పరిశీలించి నివేదిక సిద్ధంచేసింది. ఈ క్రమంలో ఆక్రమణల తొలగింపు, నాలాల విస్తరణ వంటి చర్యలను తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో వరద ముప్పు నుంచి హైదరాబాద్ మహా నగరాన్ని రక్షించేందుకు మహా ప్రణాళిక సిద్ధమవుతోంది. నగరంలో మూసీకి ఇరువైపులా 15 వరకూ చెరువులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వరద నీటిని తొలుత ఈ చెరువుల్లోకి, అక్కడ నుంచి మూసీలోకి మళ్లించడం ద్వారా వరద ముప్పును ఎదుర్కోవచ్చనే అలోచనతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఉన్నవాటిల్లో పూడిక పేరుకుపోయింది. చెరువుల్లోకి కలిసే నాలాలూ పూడిపోయాయి. అందుకే చెరువుల ప్రస్తుత సామర్థ్యం, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపైనా అధ్యయనం చేస్తున్నారు. చెరువులకు చేరిన నీరు మూసీలో కలిసేలా వ్యూహరచన చేస్తున్నారు. మూసీ సుందరీకరణ పథకానికి ఇది ఊతమిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. 2050 అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అంశాలపై రూపొందిస్తున్న మహా ప్రణాళికలో వరద మళ్లింపే కీలకమైనది. ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఈ ప్రణాళిక సిద్ధం కానుందని సమాచారం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నట్లుండి ఒకేసారి కుండపోత వర్షం కురుస్తుండడంతో నగర రోడ్లు నదులను తలపిస్తు న్నాయి. వరదపోయే మార్గాలు మూసుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో హైదారాబాద్,ఇటీవల విజయవాడలో జరిగిన వరద బీభత్సం తెలిసిందే. 2020 సంవత్సరంలో హైదరాబాద్ కూడా ఇలానే వరదలతో వణికిపోయింది. రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు మరింతగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరదల నుంచి హైదరాబాద్‌ను రక్షించేందుకు నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. 2050 నాటికి అవుటర్ రింగు రోడ్డు పరిధిలో అభివృద్ధి చెందే నగరం అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందిస్తున్న ఈ ప్రణాళికలో వరద మళ్లింపు కీలకమైనది. హైదరాబాద్‌లో ఇప్పుడున్న నాలా వ్యవస్థ రోజుకి 8 సెంటీమీటర్ల వర్షాన్ని మాత్రమే తట్టుకోగలదు. ఒక్క వర్షానికే హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయి.

# కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకురంగం సిద్ధం

**ఏడాది పాలనపై ఫోకస్ పెట్టేలా కార్యక్రమాలు**

హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న క్రమంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఏడాలిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు తదితరాలను ఫోకస్ చేస్తూ కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 7వ తేదీకి రేవంత్ సర్కారు ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈమేరకు ప్రజాపాలన-విజయోత్సవాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో శాఖలవారీగా, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈసందర్భంగా డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ నెల 19న వరంగల్ వేదికగా.. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీఎం రేవంత్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇక డిసెంబర్ 7,8,9 తేదీల్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేసింది. డిసెంబర్ 7న ట్యాంక్‌బండ్‌పై , 8న సచివాలయంలో .. 9న నెక్లెస్ రోడ్‌లో విజయోత్సవ వేడుకలు జరపనున్నారు. విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ చేయనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆహ్వానించాలని నిర్ణయించారు. మహిళా సాధికారత, రైతుల సంక్షేమాన్ని సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొననుంది.

# ఫిలిప్పీన్స్‌లో పటాన్‌చెరు వైద్య విద్యార్థిని ఆత్మహత్య



హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:
వైద్య విద్య చదువు కోసం విదేశాలకు వెళ్లిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామానికి చెందిన చింత స్నిగ్ధ (19) ఫిలిప్పీన్స్‌లోని పెర్పక్యువెల్ విశ్వవిద్యాలయంలో మెడిసిన్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. త్వరలో మెడిసిన్ మూడవ సంవత్సరంలో అడుగుపెట్టే సమయంలోనే చనువు చాలించింది. గురువారం రాత్రి చింత స్నిగ్ధ తన గదిలో నిద్రపోయింది. ఉదయం పుట్టిన రోజు కావడంతో శుభాకాంక్షలు తెలిపేందుకు స్నేహితులు ఆమె గది వద్దకు వెళ్లి పిలిచారు. కానీ గది తలుపులు ఎంతకూ తీయకపోవడంతో ఇండియాలోని ఆమె తండ్రికి ఫోన్ చేశారు. దాంతో విద్యుత్ శాఖలో డిఇగా పనిచేస్తున్న ఆమె తండ్రి అమృతరావు గది తలుపులు పగులగొట్టాలని సూచించడంతో వారు గది తలుపుల పగులగొట్టి చూసేసరికి విగతజీవిగా పడి ఉంది. కూతురు ఉన్నత విద్య కోసం వెళ్లి, తిరిగి వస్తుందన్న ఆశతో ఉన్న తల్లిదండ్రులు ఈ హఠాత్ పరిణామంతో ఒక్కసారిగా విషాదంలోకి వెళ్లిపోయారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తమ కూతురు మృతదేహాన్ని ఇండియాకు రప్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# చివరిదశకు మహారాష్ట్ర ఎన్నికల పోరు

**నాందేడ్ తదితర ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ ప్రచారం**



హైదరాబాద్,నవంబర్ 15,ప్రజావినికిడి:
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. ప్రచార గడువు పద్దెనిమిదో తేదీన సాయంత్రం ముగియనుంది. సమయం ముగియడంతో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు నిర్వహించడానికి బీజేపీ నేతలు ఏర్పాట్లు చేశారు. మరోమారు అక్కడ అధికారం సాధించేందుకు బిజెపి తనముందున్న అన్ని అస్త్రాలను వినియోగిస్తోంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ఎన్డీఏ నేతలు రంగంలోకి దిగుతున్నారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మహారాష్ట్ర వెళ్తున్నారు. శని, ఆదివారాల్లో పవన్ కల్యాణ్ నాందేడ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. మహారాష్ట్రలో తెలుగు వారు ఉన్న పలు ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం సాగనుంది. నాందెడ్‌లో తెలుగు మూలాలున్న ప్రజలు ఎక్కువగా ఉన్నారు. అందుకే వీరిని ఆకట్టుకునేందుకు పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయించాలని నిర్ణయించారు. పవన్ కల్యాణ్ నాందేడ్ ప్రాంతంలో మొత్తం మూడు బహిరంగసభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ వారి పర్యటన ఉంటుంది. పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రి సత్యకుమార్ కూడా ఈ ప్రచారంలో పాల్గొంటారు. నాందేడ్‌కు బీజేపీ తరపున ఎన్నికల ఇంచార్జ్‌గా ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రచారం అంశాన్ని సోషల్ మీడియాలో ధృవీకరించారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గత నెల రోజులుగా నాందేడ్‌లోనే బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా బీజేపీ ముఖ్య నేతలు అంతా ఇప్పటికే ఒక విడత నాందేడ్‌లో ప్రచారం పూర్తి చేశారు.
పవన్ కల్యాణ్, సత్యకుమార్ నాందేడ్ ప్రాంతంలో మూడు సభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తారు. పవన్, సత్యకుమార్ ప్రచారం వల్ల బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగుపడి అభ్యర్థుల మెజార్టీలు భారీగా పెరుగుతాయని ఎన్నికల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ప్రాంత అభివృద్ధి, అక్కడి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ కూటమి చేసిన కృషి ఇక్కడి ప్రజలు మరోసారి బీజేపీ కూటమిని ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ఎన్నికల ఇంచార్జిగా బీజేపీ నాయకత్వం బాధ్యతలు అప్పగించిన తర్వాత నెల రోజులుగా అక్కడ ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నానని బీజేపీ విజయం ఎలాంటి డౌట్ లేదని ఆయన అంటున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్



నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఎన్‌బీకే 109 దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి డాకు మహారాజ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్‌బీకే 109 టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ రానే వచ్చేసింది. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. డాకు డాకు మహారాజ్ అంటూ సాగుతున్న టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# ఆలోచింపజేస్తున్న శేఖర్ కమ్ముల 'కుబేర' గ్లింప్స్




దర్శకుడు శేఖర్ కమ్ముల చిత్రాలకు ప్రేక్షకుల్లో ఓ మంచి గుర్తింపు ఉంది. ఆయన చిత్రాలంటే మనసుకు హాయిగా ఉంటాయనేది వాళ్ల హృదయాల్లో నాటుకుపోయింది. తాజాగా శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో రాబోతున్న చిత్రం 'కుబేర'. ధనుష్, నాగార్జున హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న నాయికగా నటిస్తోంది. అమిగోస్ క్రియేషన్స్, ఎస్‌వీసీ ఎల్‌ఎల్‌పీ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తిచేసుకున్న 'కుబేర' చిత్రం నుంచి నేడు గ్లింప్స్‌ను విడుదల చేశారు. గ్లింప్స్‌లో ఒక్క సంభాషణ కూడా లేకపోయినా.. ఆ విజువల్స్ చూస్తుంటే ఆ విజువల్స్ మనతో మాట్లాడినట్లుగా, ఎంతో డెప్త్‌గా అనిపిస్తుంది. డబ్బుకు మానవ సంబంధాలకు ఉన్న సంబంధాన్ని, కుటుంబ భావోద్వేగాలను ప్రతి మనసును తాకే విధంగా చాలా లోతుగా శేఖర్ కమ్ముల ఈ చిత్రంలో డిస్కస్ చేస్తున్నట్లుగా అనిపిస్తుంది.తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

# నయన ప్రేమకథ అలా మొదలైంది..




అగ్ర నాయిక నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని గర్వంగా పిలుచుకుంటారు. బుల్లితెర ప్రయోక్తగా కెరీర్‌ను మొదలుపెట్టి అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమె ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ నేపథ్యంలో 'నయనతార: బీయాండ్ ది ఫెయిరీటేల్' పేరుతో ఆమె విజయవంతమైన సినీ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రూపొందిన డాక్యుమెంటరీ త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఇందులో ఆమె వ్యక్తిగత, సినీ జర్నీకి సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను పొందుపరిచారు. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమాయణం, పెళ్లి వరకు సాగిన వారి ప్రయాణాన్ని కూడా ఈ డాక్యుమెంటరీలో వివరించారని తెలిసింది. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్‌తో తాను ప్రేమలో పడిన క్షణాలను నయనతార గుర్తు చేసుకుంది. విఘ్నేష్‌శివన్ దర్శకత్వం వహించిన 'నానుమ్ రౌడీదాన్' (2015) సెట్స్‌లో తొలిసారి వీరిద్దరూ కలుసుకున్నారు. నయనతార మాట్లాడుతూ 'పాండిచ్చేరిలోని ఓ మారుమూల ప్రాంతంలో షూటింగ్ పెట్టారు. విజయ్ సేతుపతి మీద సీన్స్ షూట్ చేస్తున్నారు. అప్పుడే నేను దూరంగా విఘ్నేష్ శివన్‌ను గమనించా. మోముపై చెరగని చిరునవ్వు, సన్నివేశాన్ని వివరించే శైలి, దర్శకుడిగా అతని ప్రత్యేకమైన పనితీరు నన్ను ఆకట్టుకుంది. ఆ క్షణంలోనే అతని ప్రేమలో పడిపోయా' అని నయనతార చెప్పింది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ ప్రేమాయణం అనంతరం 2022 జూన్ 9న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు సరోగసీ విధానం ద్వారా ఉయిర్, ఉలగం అనే కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.



# హాయ్.. నేను రానా దగ్గుబాటి..

## షో ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గ బాటి కాంపౌండ్ నుంచి టాక్ షో సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ను విడుదల చేశారు. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ ఇంట్రో మొదలుపెట్టాడు రానా.ఆ తర్వాత షోలోకి గెస్టులుగా నాగచైతన్య, శ్రీలీల, సిద్దు జొన్నలగడ, నాని, ప్రియాంకా ఆరుళ్ మోహన్, ఎస్ఎస్ రాజమౌళి, తేజ సజ్జా దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్లు ఎంట్రీ ఇచ్చారు. స్టార్ సెలబ్రిటీలతో టాక్ షో ఉండబోతున్నట్టు రానా తెలియజేశాడు. రానా అండ్ సెలబ్రిటీల స్టైల్‌లో సాగే ఈ సిరీస్ నవంబర్ 23న అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. ఫిల్టర్ చేయని, స్క్రిప్ట్ లేని.. మరిచిపోలేనిది.. అంటూ విడుదల చేసిన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతోంది. రానా చేయబోయే షోలో రొటీన్ అంశాలే ఉండబోతున్నాయా.. ? లేదా ప్రేక్షకులకు కొత్త యాంగిల్ ఏమైనా చూపించడబోతున్నాడా..? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# నేచురల్ స్టార్ నాని.. మరో క్రేజీ కాంబో..



నేచురల్ స్టార్ నాని వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్నాడు. డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలు చేయడమే కాకుండా తన మార్కెట్ స్థాయిని కూడా పెంచుకుంటూ వెళుతున్నాడు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ 3' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా 2025 వేసవిలో విడుదల కానుంది. ఇటీవల శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో ప్రాజెక్ట్‌ను లాంచ్ చేసిన నాని, ఆ చిత్రం షూటింగ్‌ను వచ్చే ఏడాది ప్రారంభించనున్నారు. ఇవి కాకుండా నాని, సుజీత్ కాంబినేషన్‌లో మరో యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందబోతోంది. ఆ సినిమా పవన్ కళ్యాణ్ %OG% అనంతరం స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఇలా పలు డిఫరెంట్ సినిమాలతో బిజీగా ఉన్న నాని, మరిన్ని కొత్త కథల కోసం చర్చలు జరుపుతున్నారు. తాజాగా నాని, షైన్ స్క్రీన్స్ నిర్మాణ సంస్థ సాహు గారపాటి, హరీష్ పెద్ది కలయికలో మరో ప్రాజెక్ట్ ప్లాన్ అవుతున్నట్టు సమాచారం.'టక్ జగదీష్' తర్వాత వీరు మళ్లీ కలిసి పనిచేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు మలయాళ దర్శకుడు విపిన్ దాస్ దర్శకత్వం వహించనున్నారని సమాచారం. విపిన్ దాస్ మంచి కంటెంట్ ఉన్న దర్శకుడు. ఇప్పటికే 'జయ జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' వంటి విభిన్నమైన చిత్రాలను తెరకెక్కించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన చెప్పిన కథ నానికి బాగా నచ్చడంతో ఈ ప్రాజెక్ట్‌కు ఆయన సంతోషంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడనుంది. విపిన్ దాస్ దర్శకత్వంలో నాని నటించబోయే ఈ చిత్రం 2026లో సెట్స్‌పైకి వెళ్లనుందట. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్స్ పూర్తి అయిన తర్వాత ఈ సినిమా మొదలుకానుంది. విభిన్నమైన కథాంశాలతో విపిన్ దాస్ తెరకెక్కించబోయే ఈ చిత్రం కూడా ప్రేక్షకులను అలరిస్తుందన్న నమ్మకం వ్యక్తమవుతోంది. ఇప్పటికే వరుస విజయాలతో జోరు మీదున్న నాని, కొత్త తరహా కథలపై దృష్టి సారిస్తున్నారు. ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసు దోచుకుంటున్న నాని, విపిన్ దాస్‌తో కలయికలో కూడా ఇదే స్థాయిలో కొత్తదనాన్ని అందిస్తుందని టాక్. అసలే మలయాళం దర్శకులు తక్కువ బడ్జెట్ లో బెస్ట్ అవుట్ పుట్ ఇస్తారని అంటారు. ఇక నానితో సినిమా అంటే ఇప్పుడు బడ్జెట్ 50 కోట్లు దాటుతోంది. కాబట్టి ఆ దర్శకుడికి ఫ్రీ హ్యాండ్ లభించినట్లే. మరి అలాంటి దర్శకుడితో నాని ఎలాంటి కంటెంట్ ను రప్పిస్తాడో చూడాలి.

# మ్యూజిక్ డైరెక్టర్ తమన్ గొప్ప మనసు..

## కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సాయం

ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ గొప్ప మనసు చాటుకున్నారు. చావుబతుకుల్లో ఉన్న ఓ రోగికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించడంలో సాయం చేశారు. ఆయన చొరవతో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా పూర్తిచేసినట్టు డాక్టర్ లీలాకృష్ణ తన ఇన్‌గ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. 'థ్యాంక్యూ డియర్ తమన్. ఏఐఎన్‌యూ ఆసుపత్రిలోని రోగికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్‌ను విజయవంతంగా జరిగేలా చూశావు. నీ కైండ్ హార్ట్‌ను జీవితాంతం గుర్తుపెట్టుకుంటా' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 'గాడ్ ఈజ్ గ్రేట్ డియర్ డాక్టర్' అంటూ లీలాకృష్ణకి తమన్ రిప్లై ఇచ్చారు. తమన్ మంచి మనసు గురించి తెలుసుకున్న అభిమానులు అభినందనలు కురిపిస్తున్నారు. టాలీవుడ్ క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న తమన్ స్టార్ హీరోల చిత్రాలకు సంగీతం అందిస్తున్నారు. బుల్లితెర మ్యూజిక్ షోలకు తమన్ న్యాయ నిర్ణేతగానూ వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తమన్ ఫ్యాన్స్‌తో ఎప్పుడూ టచ్‌లో ఉంటారు. అందరికంటే ముందుగానే తాను సంగీతం అందిస్తున్న చిత్రాల అప్డేట్స్ పంచుకుంటారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613